అభేరి రాగము 22 వ మేళకర్త జన్యము రూపకతాళము

ప. నినువినా మఱి గలదా లోకములో
నిరంజని నిఖిలజనని మృడాని భవాని ॥నిను

అ. పన్నగభూషణుని రాణి పార్వతి లలిత
పరాకు సేయరాదికను శ్రీబృహదంబ వినుమా ॥నిను

చ. పామరుడన్నమ్మ దయచేసి వరమిమ్ము
పాపమెల్ల పరిహరించి బిరాన బ్రోచుటకు
సారము లేని భవజలధి తగులు కొని
చాల వేసారితి నావిచారము దీర్చుటకు
నా మదిలో నీవే గతియని నమ్మితి
శ్యామకృష్ణనుత భక్తపరిపాల నను బ్రోచుటకు ॥నిను